జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 26 | జనవరి | 2025 ◆ పేజీలు : 7



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ**

*హుజురాబాద్, జనవరి 25, ప్రజా జ్యోతి :*

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. శనివారం స్థానిక కోర్ట్ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడలు న్యాయవాదుల ఐక్యతకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంగా పాటు శారీరక దారుఢ్యానికి

మిగతా 2 లో...





## గణతంత్ర దినోత్సవం నుంచి...
# 4 నూతన పథకాల ప్రారంభం

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి**

**ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి**

**నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్ శాంత కుమారి**

*జగిత్యాల బ్యూరో, జనవరి 25, ప్రజాజ్యోతి:*

జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో

మిగతా 2 లో...



## త్యాగధనుల స్మరణలో...
## 76వ వసంతంలోకి...
# సంపూర్ణ స్వరాజ్యం

- లాహోర్ వేదికగా 1930లో సంపూర్ణ స్వరాజ్య తీర్మానం
- 1947 ఆగస్టు 15న బ్రిటిషర్ల పాలనకు ముగింపు
- 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా భారత్

*రామగిరి, జనవరి 25 (ప్రజాజ్యోతి) :*

వ్యాపారం కోసం దేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి భారతావని లోని పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకున్నారు. దేశంలోని రాజులు, సంస్థానాధిపతుల మధ్య ఉన్న అనైక్యతను ఆసరగా చేసుకుని క్రమంగా పాలనపై పట్టుసాధించారు. అనేక రాజ్యాలు, సంస్థానాలుగా ఉన్న భారతావనిని., విభజించు పాలించు విధానం అవలంభించి., అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలకు పైగా ఆంగ్లేయుల పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత

మిగతా 2 లో...

# అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టొద్దు

**సందర్శకుల కోసం రిజిస్టర్ ఏర్పాటు చేయాలి**

**అంబరిపేట పార్కును సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



2 లో...

**ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి...**

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియ జేసిన ఉల్లంపల్లి గ్రామస్తులు...**



# దశబ్దాల కల నెరవేరిన వేళ...

*చిగురుమామిడి, జనవరి 25 (ప్రజాజ్యోతి)*

దశాబ్దల కాలంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని ఉల్లంపల్లి, మడద,బంటుపల్లె గ్రామాలకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి

మిగతా 2 లో...

## దశబ్దాల కల నెరవేరిన వేళ...



(మొదటి పేజీ తరువాయి...)

మండలం ఉల్లంపల్లి గ్రామంలో శనివారం ఆర్టీసీ బస్సు సేవలను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొన్న ప్రభాకర్ పని చేస్తున్నారని చెప్పారు.చాలా సంవత్సరాలుగా తమ గ్రామానికి బస్సు రాలేదని,ప్రస్తుతం రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఉల్లంపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులను త్వరలోనే చేసే విధంగా చూస్తామని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు.తమ గ్రామాలకు బస్సు సేవలను కల్పించిన కరీంనగర్, హుస్నాబాద్ డిపో మేనేజర్ లకు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్, స్పోర్ట్స్ అథారిటీ మెంబర్స్ వెన్న రాజు, కోడముంజ మహేందర్, మడద గ్రామ శాఖ అధ్యక్షుడు రణధీర్ గౌడ్, రాములపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కమలహాసన్, సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, రాజు గౌడ్, కానవేణి మల్లయ్య, కానవేణి ఒదయ్య, కొండ కాశీ విశ్వనాథం, కొండ జగన్, కోలా చంద్రమోహన్, జేరిపోతుల రాజు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి..

(మొదటి పేజీ తరువాయి...)

ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ జడ్జీ పి.బి. కిరణ్ కుమార్ , కరీంనగర్ సబ్ జడ్జీ కె.వెంకటేష్, జూనియర్ సివిల్ జడ్జి పి.ఆలేఖ్య, మేజిస్ట్రేట్ లు గెడెం స్వాతి, పద్మ సాయిశ్రీ, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, కార్యదర్శి మట్టేల తిరుపతి,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సౌమిత్ర, అలేఖ్య లతో పాటు పలువురు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, జనవరి 25, (ప్రజాజ్యోతి):**



జగిత్యాల పట్టణ 41 , 44 , 9వ వార్డులలో టి యూ ఫ్ ఐ డి సి నిధులు 90 లక్షలతో అభివృద్ధి పనులకు ఆయా వార్డుల్లో భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ 9వ వార్డులో టీటీడీ ద్వారా మంజూరైన 10 లక్షల నిధులతో భజన మందిరం నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, వోద్ది శ్రీలత రామ్మోహన్ రావు,రామాలయం మాజీ చైర్మెన్ నరేష్, నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ & నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ★జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ మాట్లాడుతూ,నూతన 4 నూతన పథకాల లాంచింగ్ కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ,అదనపు కలెక్టర్లు బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డిఆర్డిఓ , రఘు వరుణ్,మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 76వ వసంతంలోకి సంపూర్ణ స్వరాజ్యం

(మొదటి పేజీ తరువాయి...)

1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన, మాన, ప్రాణత్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా 1950వ దశకం లోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్ లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించుకుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి...

### రిపబ్లిక్‌డే జనవరి 26నే ఎందుకు..?

అసలు రిపబ్లిక్ డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న ఆనాటి రాజకీయ నేతల వైఖరిని జలియన్ వాలా బాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. నాడు సుభాష్ చంద్రబోస్, రాజాజి లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి సంపూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయినీ కల్పించాలన్న సదుద్దేశంతో నవ భారత నిర్మాతలు, రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం –1935 పూర్తిగా రద్దయ్యింది. ఆ రోజున భారత్ సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. కొన్నేళ్ల తర్వాత లౌకిక అనే పదం వచ్చి చేరింది. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్ గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్ గా నియమించారు. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చు చేశారు. భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ, అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఇక, తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన పాత పార్లమెంట్ దర్బార్ హాల్ లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఢిల్లీలోని కర్తవ్య పథ్ వరకూ ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. విదేశీ పాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడు పోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టొద్దు

**జగిత్యాల బ్యూరో జనవరి 25 ప్రజా జ్యోతి:**

జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కులో ముఖ్యంగా అంబారిపేట రైతులకు టికెట్ వంటి ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు. శనివారం జగిత్యాల అర్బన్ అంబారిపెట పార్క్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అటవీ శాఖ జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీ పార్కులో తిరిగి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా అంబారి పేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దన్నారు. అంబారి పేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని చెబుతూ రైతులు పొలం దగ్గరికి వెళ్తే టికెట్ లాంటి ఆంక్షలు విధించరాదన్నారు. అలాగే పార్కులో ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్ లో ఆధారాలు గల ప్రూఫ్ లాంటి జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పార్కులో సెక్యూరిటీ ఉంటుందని జీవన్ రెడ్డి అన్నారు. పార్కు కు వచ్చిన సందర్శకులకు నీటి సమస్య, తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు. మెడికల్ కిట్ తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్,కౌన్సిలర్లు దుర్గయ్య, హనుమండ్ల జయశ్రీ, నక్క జీవన్,ఆసియా సుల్తానా,కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, రజినీకాంత్,బొల్లి శేఖర్,గిరిధర్, అల్లాల సరిత, రమేష్ రావు, పాల్గొన్నారు.



# చొప్పదండి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేస్తా

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండేటట్లు అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పాలకవర్గం పదవీ విరమణ, ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేకుండా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరిగాయని అన్నారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ ప్రశాంతంగా తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న పాలకవర్గాన్ని అభినందించి సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డులలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి , ఎస్ ఐ అనూష, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మినరల్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి నవోదయ విద్యాలయంలో మినరల్ ప్లాంట్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్ ను విద్యాలయానికి పూర్వ విద్యార్థులు బహుకరించగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన నమూనా ఓటు వినియోగ పద్ధతి కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి మంగతాయారు, పూర్వ విద్యార్థులు వాసుదేవ రెడ్డి, రాజబాబు, విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీలో చేరికలు



**సుల్తానాబాద్, జనవరి 25(ప్రజా జ్యోతి):**

బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు ఆరెపల్లి జయకర్ బాబు బి ఎస్ పి కి రాజీనామా చేసి శనివారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో ధర్మసమాజ్ పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అంతేకాకుండా మండలంలోని ఐత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన న్యాతరి లచ్చయ్య బీఎస్పీకి రాజీనామా చేసి ధర్మసమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు ముఖేష్, పెద్దపల్లి పట్టణ ధర్మసమాజ్ నాయకులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్య దీపం ఫౌండేషన్ గ్రామ కమిటీ ఎన్నిక



**కోనరావుపేట జనవరి 25 (ప్రజాజ్యోతి):**

యువ చైతన్య దీపం వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్ ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో ఆ ఫౌండేషన్ సభ్యత్వ నమోదు నిర్వహించారు.గ్రామంలోని యువకులు, వివిధ కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున ఈకార్యక్రమంలో పాల్గొని సభ్యత్వాన్ని స్వీకరించారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొడ్డు శంకరయ్యను ఎన్నుకున్నారు. ఇక్కడ నాగరాజు, బొడ్డు భూమయ్య,భాస్కర్,శివ,కొమ్ము చంద్రయ్య,శేఖర్,నర్సయ్య, శివరాజ్, భూమయ్య,దేవరాజు,అశోక్,ముత్తయ్య,గ్రామస్తులు తదితరులు ఆన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి





**చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎలక్షన్ విధానం పై అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, విధిగా ఎలక్షన్లో పాల్గొ ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, రాజేశం, సతీష్, కృపాకర్, అనూష, మౌనిక, రేఖ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7 న లక్షల డబ్బులతో మాదిగ సోదరులు హైదరాబాద్ కు తరలి రండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ

**సుల్తానాబాద్ జనవరి 25(ప్రజా జ్యోతి)**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ అన్నారుశనివారం సుల్తానాబాద్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్లో ఏర్పాటు చేసిన వేల గొంతులు లక్ష డబ్బులతో మహా ప్రదర్శనాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ మండలంలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మాదిగ సోదరులు డబ్బులతో బయలుదేరాలని నాయకులకు సూచించారుఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షుడిగా మంచిరామి గ్రామానికి చెందిన తిప్పారపు లక్ష్మన్ ప్రధాన కార్యదర్శిగా బోయిని రంజిత్ కార్యదర్శి దాసరి సంపత్ ను నియమించారు ఈ కార్యక్రమంలో సంకెనపల్లి లక్ష్మణ్ ఎనగందుల నాంపల్లి ప్రభాకర్ కల్లేపెల్లీ అనిల్ .రాజేశం శ్రీనివాస్ ప్రవీణ్ మాణిక్ తో పాటు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్స్ డే



**చొప్పదండి ,జనవరి 25 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్స్ డే నిర్వహించారు.ప్రిన్సిపల్ శరత్ బాబు ఓటు ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేషారు. విద్యార్థినీ, విద్యార్థులు ఓటర్స్ డే ర్యాలీ నిర్వహించారు. తెలుగు అ ధ్యాపకురాలు ఎన్ఎస్ఎస్ అధికారి సబితా రాణి , వైస్ ప్రిన్సిపల్ శరత్ చం ద్ర ప్రకాష్, శ్రీధర్, శ్రీనివాస్ , మనోహర స్వామి, భరణి, రాజమౌళి, రాజశేఖర్, కొండయ్య శ్రీనివాస్ , రాజేందర్ రెడ్డి ఐలయ్య, హారిక, అనిత పాల్గొన్నారు.

# దశలవారీగా పోరాటలకు సిద్ధం అవుదాం

### – జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్

**హుజురాబాద్, జనవరి 25, ప్రజా జ్యోతి :**

జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పవని, ఇళ్ల స్థలాలను కాపాడుకునేందుకు దసలవారీగా పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందని టి యు డబ్ల్యూ జె ( ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరు శేఖర్ పిలుపునిచ్చారు. శనివారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగునూరి శేఖర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇళ్ల స్థలాల పూర్తిస్థాయి కేటాయింపు కోసం పలు మార్లు కాంగ్రెస్ నాయకులతోపాటు ప్రజాప్రతినిధులకు, మంత్రులకు వినతి పత్రం అందించి నా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. టీ యుడబ్ల్యూ పోరాటాలకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, మన హక్కుల కోసం మరోసారి పోరాట బాట తప్పదని అన్నారు. స్థలాల కోసం మొదటగా సోమవారం నుంచి దశల వారి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మొదటిరోజు ఎంఆర్ఓకి వినతి పత్రం అందించడం తోపాటు మిగతా అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికి స్పందించకపోతే నిరసన కార్యక్రమాలతో పాటు దీక్షలు చేపడతామని, అంతటితోను సమస్య పరిష్కారం జరగకుంటే ఆమరణ దీక్ష వరకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ కన్వీనర్ ధర్మారెడ్డి, కో– కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్, జిల్లా ఉపాధ్యక్షులు నంబి భరణి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుక మారి సత్యరాజ్, వేల్పుల సునీల్, సీనియర్ జర్నలిస్టులు ఆంజనేయస్వామి, కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, కిరణ్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు హుజురాబాద్ నుంచి జిల్లా కార్యవర్గానికి ఎన్నికైన నాయకులను ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.



## విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుకరణ



**చొప్పదండి, జనవరి 25 ( ప్రజా జ్యోతి ):**

ప్రజాస్వామ్యం– ఓటర్ భాగస్వామ్యం అనే అంశంపై వ్యాసరచన ,వక్తృత్వ పోటీలలో గెలుపొందిన చొప్పదండి విద్యార్థులకు కరీంనగర్ ఆడిటోరియంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, మెప్మా పీడీ వేణుమాధవ్ సర్టిఫికెట్లు బహుకరించారు. వ్యాసరచన పోటీలో ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని పూసల సాయి కీర్తన,వక్తృత్వ పోటీలో చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు) విద్యార్థి శ్రీ రుత్విక్ మండల స్థాయిలో ఎంపికయ్యారు. వీరిని మండల విద్యాధికారి, ఆర్న కొండ జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్, హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి అభినందించారు.

## వడ్లూరి వేదార్థకు వరల్డ్ బుక్, మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు

**హుజురాబాద్, జనవరి 25, ప్రజా జ్యోతి :**



యువకులు ప్రేమ, చెడు వ్యసనాల బారిన పడి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని నేపథ్యంలో అతిపిన్న వయసు లోనే లస్ట్రస్ లవ్ అనే పుస్తకాన్ని ఇంగ్లీషులో రాసి వరల్డ్ బుక్ , మహాత్మా గాంధీ నేషనల్ అవా ర్డు పొంది హుజురాబాద్ పట్టణానికి వన్నెతెచ్చాడు. వివరాల్లోకెళ్తే హుజరాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన వడ్లూరి సుదర్శన్ కుమారుడు వడ్లూరీ వేధార్థ ఎస్సార్ కాలేజీ నందు బీటెక్ ద్వితీయ సం వత్సరం అభ్యసిస్తున్నాడు. 18 ఏళ్లకే ఈ విద్యార్థి ఈ మధ్య కాలంలో చాలా మంది విద్యార్థులు చేడు వ్యసనాలకు బానిసలై మరియు ప్రేమలు విఫలమై ఆత్మ హత్యలు చేసుకొంటున్నారని, ఇలాంటి యువతకు మనో ధైర్యం ఇచ్చి వారిని మంచి మార్గములో వెళ్ళేవిధంగా వేదార్థ ఇంగ్లీష్ భాష లో కవితల రూపకంలో పుస్తకము రాసినాడు. ఇంతచిన్నవయసులో తెలంగాణ తోపా టు భారత దేశంలోనే అతి చిన్నవయసు లో మంచి పుస్తకం రాసినందుకు గాను ఇటీవల వరల్డ్ బుక్ రికార్డు వారు అతన్ని పిలిపించి ఈనెల 19 న రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ నందు అవార్డు ప్రదానం చేశారు. అలాగే రవీంద్రభారతి లో కూడా పెద్దలు సత్కరించారు మన పట్టణానికి చెందిన వేధార్థ ఇలాంటి అవార్డు పొందటం పట్ల అతని పెదనాన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ తో పాటు పలువురు టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల తోపాటు హుజరాబాద్ పట్టణం లోని పలువురు అభినందిస్తున్నారు.

## న్యాయవాది రవితేజను సన్మానించిన ఓడితల ప్రణవ్

**హుజురాబాద్, జనవరి 25, ప్రజా జ్యోతి :**

జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం కేసు హైకోర్టులో వాదించి గెలిపించిన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది జీడీ రవి తేజను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వోడితల ప్రణవ్ శనివారం ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన లీగల్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీడి రవితేజ పనిచేయాలని సూచన చేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న– సదానందం కేసు గెలవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొలువురు కిరణ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, జాను, సిద్దు తదితరులు పాల్గొన్నారు



## రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**గోదావరిఖని , జనవరి 25(ప్రజాజ్యోతి )**



రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.శనివారం ఈ ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,అడిషనల్ కలెక్టర్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ హాజరై మేయర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మూడు కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. దాదాపు రూ. 3కోట్లతో రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్ సీతానగర్ లో రోడ్డు,వాటర్ యూజీడి,వినాయక మండపం దగ్గర యూజుడి రోడ్డు,మల్లికార్జున్ నగర్ బ్రిడ్జి,అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ భవన్,రెల్లి వాడలో యూజుడీ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డ్ ,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.రూ.300 కోట్ల నిధులతో రామగుండం నియోజకవర్గంలో సిసి రోడ్, డ్రైనేజీ,తాగునీరు,దర్గా కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి

**విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషిచేస్తా...**

**ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా**

**పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**





**కరీంనగర్ బ్యూరో,జనవరి 25, (ప్రజాజ్యోతి )**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడు పడతానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే ఒక ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని.ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత తో పాటు, హెల్త్ కార్డుల మంజూరీకి కృషి చేస్తానని ని వెల్లడించారు.ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరి సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రైవేటు జూనియర్ డిగ్రీ పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు, విద్యార్థులకు స్కాలర్షిప్పులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.గత ఐదు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రంథాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు.ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రిపబ్లిక్ డే వేడుకల ఏర్పాటను పరిశీలించిన సింగరేణి అధికారులు

**గోదావరిఖని , జనవరి 25(ప్రజాజ్యోతి )**



గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం జరుగునున్న రిపబ్లిక్ డే వేడుకలను సింగరేణి ఆర్జీవన్ అధికారులు పరిశీలించారు. శుక్రవారం అధికారులు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ను సందర్శించారు.ఈ సందర్భంగా యస్.ఓటు జియం గోపాల్ సింగ్ మాట్లాడుతూ రిపబ్లిక్ డే వేడుకలను విజయవంతం చేయలని,స్టేడియంలో పరేడ్ కోసం మార్చ్ పాస్ట్,జాతీయ గీతాల పై సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని,అందరికి అనుకూలంగా సీటింగ్,విఐపిలకు ప్రత్యేక సీటింగ్ ఉత్తమ ఉద్యోగులకు తగిన ఏర్పాట్లు చేయాలనీ సూచించారు.అధికసంఖ్యలో హాజరు కానున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, డి.కిరణ్ బాబు,ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్,డిజియం పర్సనల్ డి. కిరణ్ బాబు,సివిల్ యస్.ఇ వర ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బి.సారంగపాణి,శ్రావణ్ కుమార్,హన్మంతరావుజూనియర్ ఇన్స్ పెక్టర్స్ శ్రీనివాస్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడికి ఆర్ఎస్కే నివాళి

**రామగిరి, జనవరి 25 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని కల్వచర్ల గ్రామనికి చెందిన శతాధిక వృద్ధుడుఎనమనగండ్ల రాములు (106) శుక్రవారం రాత్రి మృతి చెందారని తెలుసుకున్న రేండ్ల శారద కుమారస్వామి రాములు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి సంతాపం తెలియజేశారు. ఊరిలో రాములు చేసిన సేవలు, తన జీవన విధానం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయన్నారు. దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత, భాగవతం, సంప్రదాయాల విషయం లో, జానపదం వంటి పాటలలో వారికున్న జ్ఞానం గొప్పదని గుర్తు చేసూకున్నారు. అంత్యక్రియల నిమిత్తం రాములు కుటుంబ సభ్యులకు రూ.5 వేలను అందజేశారు.



# సేవ చేసే వారిని ప్రజలు ఎప్పుడూ మర్చిపోరు

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

*సుల్తానాబాద్ జనవరి 25(ప్రజా జ్యోతి)*



సుల్తానాబాద్: నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేసే వారిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పాలకవర్గం కు వీడ్కోలు కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎ మ్మెల్యే మాట్లాడుతూ, రాజ్యాంగపర మైన పదవుల్లో ఉన్నవారికి సమాజం లో ఎనలేని గౌరవం ఉంటుందన్నా రు. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంటుందన్నారు. ఎన్నికల్లో అయ్యే ఖర్చును ప్రజల నుండి రాబట్టాలనే ఆలోచన కొంద రికి ఉంటుందని, ఇలాంటి ఆలోచన లను పక్కన పెడితే వారు సమాజంలో మరింత పేరు ప్రఖ్యాతలు పొందవ చ్చని అన్నారు. ఏ పార్టీ అయినా, ఏ నాయకుడైనా ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తే ప్రజలకు మరింత ప్రయో జనం కలుగుతుందన్నారు. ఈ కా ర్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, కౌన్సి లర్లు, కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు,మేనేజర్ అలీముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా, చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లను ఘనంగా సత్క రించారు.

# చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

**– తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల, కార్మికుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తౌటం సంపత్**



*హుజురాబాద్, జనవరి 25, ప్రజా జ్యోతి :*

రిటైర్డ్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల కోసం ఈనెల 28న హైదరాబాదులోని బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్ లో నిర్వహించే 11వ రాష్ట్ర మహాసభకు రిటైర్డ్ ఉద్యో గులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల, కార్మికుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తౌటం సంపత్ కుమార్ కోరారు. శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర మహాసభల కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లగ్జరీ బస్సు లలో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరా రు. మెడికల్ స్కీమ్ లో చేరని వారికి అవకాశం కల్పించాలన్నారు. 2017 లో వేతన సవరణ రావలసిన కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశా రు. సెలవుల ఇన్క్యాస్మెంట్ పైసలు చెల్లించాలని కోరారు. పెన్షన్ లేని కార్మికుల కు తెల్ల రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు కార్మికులకు అందించాలని, రిటైర్మెంట్ కార్మికుడు చనిపోతే దహన సంస్కారులకు 30,000 రూపాయలు చెల్లించాల న్నారు. హైదరాబాదులో అసోసియేషన్ భవన నిర్మాణానికి 1000 గజాల స్థలం కేటాయించాలని కోరారు. అయ్యర్ పింఛన్లు కార్మికులకు అందవలసిన బకా యిలు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే ఆ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. చాలామంది కార్మికులకు పింఛన్ మంజూరు కాకపోవడం వల్ల అప్పులు చేసి పిఎఫ్ బకాయిలు చెల్లిస్తున్నారని అన్నారు. కొంతమంది కార్మి కులు పింఛన్ మంజూరు కాకముందే మృతి చెందుతున్నారని తెలిపారు. రిటైర్డ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్, పిసిసి అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, పేరాల లక్ష్మణ్ రావు, గూడూరు మల్లారెడ్డి, నరసయ్య, లింగయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మాస్టిన్ ల హక్కుల సాధన కోసం

# ఐక్యమత్యంతో ఉద్యమిద్దాం

**★ వెయ్యి గొంతులు లక్ష డప్పులకు పూర్తి మద్దతు..**

**★ మాస్టిన్ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేల్లి నరసయ్య...**

**★ 33జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరు**

*కరీంనగర్ జనవరి 25 (ప్రజా జ్యోతి)*



మాస్టిన్ ల హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో కలిసి ఉద్యమిద్దమని తెలం గాణ ఎస్సీ మాస్టిన్ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగేల్లి నరసయ్య పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ద ర్శనం శంకర్ అధ్యక్షతన భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు.ఈ బహిరం గ సభకు రాష్ట్రంలోని 33జిల్లాల నుండి మాస్టిన్ కులస్తులు పెద్ద ఎత్తున హాజర య్యారు.ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొం తులు లక్ష డప్పుల కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాదిగ ఉప కులాలైన మాస్టీన్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలన్నారు.తమకు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఆర్డీవో కార్యాలయం నుండి ఇస్తున్నారని, అన్ని కులాలకు ఇచ్చినట్టుగానే తాహా సిల్దార్ కార్యాలయం నుండి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమను పట్టించుకున్న పాపాన పోలే దని, కేవలం తమను ఓటు బ్యాంకుగానే వాడుకున్నారే తప్ప తమ కులాన్ని పట్టిం చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమను గుర్తించి తమకు అన్ని రకాలుగా అండగా నిలవాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,భూమిలేని నిరుపేద లకు ఇచ్చే పథకాలను తమకు వర్తింపజేయాలని వారు కోరారు.రాష్ట్ర అధ్యక్షుడు నాగేల్లి నరసయ్యను 33జిల్లాల కార్యవర్గ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్,ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి దండు అంజయ్య,నాయకులు బండ శ్రీనివాస్,దండు వర లక్ష్మి,వాసాల శ్రీనివాస్, నాగేల్లి పెంటయ్య, దర్శనం స్వామి,కృష్ణయ్య, రాములు, నాగరాజు,హరికృష్ణ, నరసింహారావు, రాజేందర్, దుర్గ ప్రసాద్, రాష్ట్ర నాయ కులు దర్శనం శంకర్,దర్శనం నరసింహ, దర్శనం సంతు,దర్శనం నల్లగొండ, దర్శనం రవి,దర్శనం రాజయ్య, దర్శనం చెందు,హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం సంపత్, నాగయ్య, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

*మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 25, ప్రజా జ్యోతి:*

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 23వ వార్డులోని శని వారం వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వార్డు ఓటర్లచే ప్రతిజ్ఞ నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ వార్డులోని మూడు బూతుల బి.ఎల్.ఓ ఓటర్ల తో ఓటు హక్కును వినియోగించుకున్న సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ ఓటర్లతో ప్రతిజ్ఞ నిర్వహించా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వై నియోజకవర్గ నేత ఓజ్జల శ్రీని వాస్, బి.ఎల్.వో లు బయ్య పద్మ, లహరి, అమల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# శతాధిక వృద్ధుడు మృతి

*రామగిరి, జనవరి 25 (ప్రజాజ్యోతి) :*



మండలంలోనీ కల్వచర్ల గ్రామానికి చెం దిన శతాధిక వృద్ధుడు యానమనగాండ్ల రాములు(106) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆరోగ్యంగా ఉండి తన పని తా ను చేసుకునే రాములు గత కొంతకాలం గా అనారోగ్య బారిన పడి మంచానికే పరి మితమయ్యాడని కుటుంబ సభ్యు లు తెలి పారు. గ్రామంలోని శివాలయం లో జరి గే భజన కార్యక్రమంలో పాల్గొనే రాములు రామాయణం, మహా భా రతం వంటి ఇతిహాసాలు, సంస్కృతి సాంప్రదాయాలను వల్లవేస్తుండేవార నీ, అ యన మరణం తీరని లోటని మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి అ న్నారు. రాములుభౌతిక కాయాన్ని సందర్శించిన ఆయన బాధిత కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# హుజరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తా

**– ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



*హుజురాబాద్, జనవరి 25, ప్రజా జ్యోతి :*

హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని హుజురా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మునిసి పల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ మున్సి పల్ పరిధిలోని పదవీ విరమణ పొందిన కౌన్సిలర్ల ప్రయోజనం కోసం కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో కూడా అందర్నీ గెలిపించుకోవడానికి తాను ముందు ఉంటానని ఆయన అన్నారు. ఇప్పటివరకు తమ పదవీకాలంలో హుజురాబాద్ అభివృద్ధి కోసం కృషిచే సిన కౌన్సిలర్లను అభినందించారు. మీరు చేసిన మంచి పనులే మీకు రాబోయే కాలంలో మేలు చేస్తాయని ఆయన అన్నారు. అనంతరం పాలక వర్గ సభ్యులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం కౌన్సి లర్లు తమ పదవీకాలంలో చేసిన వివిధ పనుల గురించి వివరించడమే కాకుండా తమకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీ తంగా ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి తమ వార్డు అభివృద్ధి కోసం నిధులు కేటా యించడం పట్ల పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్వినీగాంధీ, జూనియర్ అకౌంట్స్ అధికారి జి. సంధ్యారాణి, రెవెన్యూ ఇ న్స్పెక్టర్ రషీద్, సీనియర్ సహాయకులు శ్రీకాంత్ , ఇంచార్జీ సానిటరీ ఇన్స్పె క్టర్ యం. కిషన్ రావు, కార్యాలయ సిబ్బంది సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరూ పొందాలి : ప్రిన్సిపాల్ వేణు



*కొడిమ్యాల,జనవరి 25,(ప్రజాజ్యోతి):*

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,వి ద్యార్థులతో కలిసి కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వ హించి,ఓటుపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందా లని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.తిరు పతి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




*ధర్మపురి (జనవరి 25)ప్రజా జ్యోతి :*

ధర్మపురి పట్టణ కేంద్రాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ నందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి సమావేశ నందు జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి ప్రసాద్ రావు పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ డీఏల ను పరిష్కరించాలని, నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని పదోన్నతులు త్వరితగతిన చేపట్టాలని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్,బక్క శెట్టి రవీందర్,శ్రీనివాసరావు, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాశేట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్, మండల బాధ్యులు చల్ల కృష్ణ, బండి ప్రవీణ్,గడిపెల్లి కిరణ్,బక్కశెట్టి రవీందర్,కాశెట్టి వెంకటరమణ,బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమన్వయ కమిటీలో పాల్గొన్న తొలి జడ్పి ఛైర్మన్ దావా వసంత సురేష్



*జగిత్యాల రూరల్, జనవరి25, ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లా రూరల్ మండలం తక్కల్లపల్లి గ్రామంలో శనివారం రోజున గ్రామ సమన్వయ కమిటీ లో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... కార్యకర్తలు అందరూ కష్టపడి మళ్లీ పార్టీ అధికారం లోకి వచ్చే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు గా కార్యకర్తలు ఉండాలని అన్నారు. కార్యకర్తలకు,ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం తక్కలపల్లి గ్రామానికి చెందిన భువనగిరి గంగయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడు ఆనందరావు నాయకులు గంగారెడ్డి, లింగన్న శంకర్ ,మహేష్, రజినీ, సుమలత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాన్స్ ఆకారంలో వింత క్యారెట్

*జగిత్యాల్ రూరల్, జనవరి 25, (ప్రజాజ్యోతి).*



శనివారం రోజు జగిత్యాల పట్టణంలో టవర్ సర్కిల్ ప్రాంతంలో గల మార్కె ట్లో కూరగాయలు కొనుగోలు చేయడానికి వెళ్ళిన మోర పెల్లికి గ్రామానికి చెందిన అడవాల ప్రదీప్ కూరగాయలు కొనుగోలు చేయగా వింత ఆకారం లో క్యారెట్ లభించింది.ఈ క్యారెట్ ని గ్రామస్తులు వింతగా తిలకిస్తున్నారు.

## డా సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యేకి వినతి పత్రం

*జగిత్యాల, జనవరి25, (ప్రజాజ్యోతి):*



తత్వవేత్త రాజకీయవేత్త మొదటి ఉప రాష్ట్రపతి ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి విగ్రహాన్ని టీచర్స్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు వి జమున రాష్ట్రకార్యదర్శి ప్రభాకర్ మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి జగిత్యాల్ మండల అధ్యక్ష కార్యదర్శులు విద్యాదేవి పద్మ హరీష్ ప్రవీణ్ తరుణ్ పాల్గొన్నారు.

# సావిత్రిబాయి-జ్యోతిబాపూలె విగ్రహాల ఆవిష్కరణ

**★ జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు బిసిల ఆరాధ్య దైవం, ఆదర్శ దంపతులు**

*జగిత్యాల జనవరి 25 ( ప్రజా జ్యోతి )*

బీసీ సంక్షేమానికి వారికి ఎనలేని సేవలను అందించడం జరిగింది. మొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి మహిళ వంతులకు ఒక్క శక్తిగా, ఆదర్శంగా నిలిచింది అని ఘనంగా నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు శ్రీలత–రామ్మోహన్ రావు, హరి అశోక్ కుమార్, మానాల కిషన్, బిసి సంక్షేమ సంఘం



రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బొమ్మిడి నరేష్ కుమార్, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి, అనుమల్ల సంజయ్ సామ్రాట్ బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో–ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, అశోక్, బాలే శంకర్, సంపత్, దు మల రాజ్ కుమార్, శ్రీ మంజరి, ఉ పాధ్యాయ, కుల సంఘాల నాయకులు, వెల్గొండ పద్మ కూడా ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి, A1 చారిటబుల్ ట్రస్ట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ లు, నాయకులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడువు ముగిసిన వస్తువులు మార్కెట్లో చలామణి




*జగిత్యాల టౌన్,జనవరి 25, (ప్రజా జ్యోతి).*

జగిత్యాల పట్టణంలోని స్థానిక బైపాస్ లో గల స్మార్ట్ పాయింట్ లో గడువు ముగిసిన వస్తువుల అమ్మకాలు. వినియోగదారులు సూపర్ మార్కెట్లలో నాణ్యతమైన సరుకులు లభిస్తాయని వెళితే పౌష్టికాహారం మాట దేవుడెరుగు ఏకంగా ప్రాణాల మీదికి వచ్చేలా ఉంది అని ప్రజలు అనుకుంటున్నారు. ఇలా కాలం చెందిన సరుకులను అమ్ముతూ పలు దుకాణదారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. స్మార్ట్ పాయింట్ లో నాణ్యత మైన అని వెళ్లి లబిస్తవి అని వెళ్లి వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసి తర్వాత ఇంటికి వచ్చిన తర్వాత వాటిని తీసి చూడగా గడువు ముగిసిన రస్క్ ప్యాకెట్టు దాంట్లో ఉంది. దీనిపై సదరు కంపెనీకి ఫోన్ చేసి చెప్పిన వారి నుండి సరైన స్పందన లేదు. దీనిపై టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయగా వారు మీకు సమాధానాన్ని త్వరలో తెలియజేస్తామని వారు చెప్పినప్పటికీ,ఇప్పటివరకు ఎలాంటి సమాచారం చెప్పలేదు అని కొనుగోలుదారుడు చెప్పాడు. ఇలా మాకు రెండు మూడుసార్లు గడువు ముగిసినవి వచ్చినవి అని వినియోగదారుడు మాకు తెలిపారు, కాలం చెందిన వస్తువులను వారికి వెళ్లి వారికి తిరిగి ఇవ్వడం జరిగింది, అలాగే కొన్ని రోజుల తర్వాత సరుకులు కొనుగోలు చేయడానికి వెళ్ళగా మళ్లీ అలాగే గడువు ముగిసినవి రావడం జరిగింది.ఆహార పదార్థాలు కాలం చెల్లిన తర్వాత వాటిని వినియోగం లోకి లేకుండా దహనం చేయాల్సి ఉంటుంది, కానీ వాటిని మార్కెట్లోకి చలామణి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటివి చూడకుండా పిల్లలుతింటే, ఎవరైనా తింటే ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశం ఉంది. కాలం చెందిన ఆహారాలలో బ్యాక్టీరియా వైరస్ శిలీంద్రాలు మొదలైనవి ఉంటాయి. అవి ఆహార ఎలర్జీలకు కారణం కావచ్చు, దీని కారణంగా వికారం, కడుపు నొప్పి,వాంతులు,అలిసారం, విరేచనాలు,జ్వరం వంటి సమస్యలను ఎదుర్కొంటారు.కల్తీ వస్తువులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉండగా అధికారులు తనిఖీలు మాత్రం నామ మాత్రమే చేస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు కాలం చెందిన వస్తువులను,నాసిరకం వస్తువులను అమ్ముతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టగలరని ప్రజలు వేడుకుంటున్నారు.




# మెడికల్ కళాశాలలో ఘనంగా వ్యాసరచన పోటీలు

*జగిత్యాల బ్యూరో జనవరి 25 ప్రజా జ్యోతి:*

జాతీయ ఓటరు దినోత్సవంను పురస్కరించుకుని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యప్రసాద్ సూచనల మేరకు "స్వీప్" ఆధ్వర్యంలో జగిత్యాల మెడికల్ కాలేజీలో శనివారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించగా, నర్సింగ్ కళాశాలలో రంగోలి ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలు వ్యాసరచన పోటీలలో మెడిసిన్ మొదటి సంవత్సరం విద్యార్థిని వి. జాహ్నవి ప్రథమ, నర్సింగ్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం. రజిత ద్వితీయ మరియు రంగోలి ముగ్గులపోటీ విభాగంలో బిఎస్సీ నర్సింగ్ మూడో సంవత్సరం విద్యార్థిని హెచ్. హిరణ్మయి, ప్రథమ, మెడిసిన్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎన్. సాయి లక్ష్మి ద్వితీయ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా మెడికల్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత పాల్గొని గెలుపొందిన విద్యార్థినిలకు సర్టిఫికేట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి దేవేందర్ రెడ్డి, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.డి. హకీమ్, ఈడిఎం మమత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. శిల్ప, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. లిల్లిమేరీ, అధ్యాపక బృం దం పి. యతిరెడ్డి, పి. మనోజ్, ఎఎన్ నాగమల్లిక, ఎస్ బి ఎం చిరంజీవి, హరిణి, సరిత, రంజిత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.








# స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామ సభలు

### జిల్లా తొలి జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్

*జగిత్యాల , జనవరి 25, ప్రజాజ్యోతి:*



స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మాజి జెడ్పి చైర్మన్ దావసంత సురేష్ పేర్కొన్నారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో దావా వసంత సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు .. కాంగ్రెస్ మాయ సభలు..గ్రామ సభలు కాలయాపనకే..స్థానిక ఎన్నికల కొరకే ఈ గ్రామ సభలు... ప్రజాపాలన అని 6గ్యారంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన, కుల ఘనన, గ్రామ సభలు పెట్టి ఎన్ని సార్లు దరఖాస్తు లు స్వీకరిస్తారు.. అర్హులను ఎంపిక చేయకపోవడం వల్ల గ్రామ సభలు రసభస అయినవి... కేసీఆర్ అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేశారుఅని అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామంలో 60వేల లోపు ఉన్న రైతులకు రుణ మాఫీ ఇంకా కాలేదు.ఇంకా చాలా గ్రామాల్లో ఇలాగే ఉంది అని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారిని ఎంపిక చేసి అన్ని పథకాలు అందించాలి. మీ పరిపాలన వల్ల ప్రజలు మిమ్మల్ని తిరస్కరించుకొనే పరిస్థితి తెచ్చికున్నారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లిన రేవంత్ ముందు రైతుకు పెట్టుబడి సాయం చేయాలని అన్నారు. అర్హులైన అందరికీ అభివృద్ధి పథకాలు అందేలా చూడాలన్నారు లేకపోతే ప్రజల పక్షాన ప్రశ్నించేగుంతై కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతాము అని అన్నారు. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ మాట్లాడుతూ నిన్న జగిత్యాల లో పురపాక సంఘం ఆత్మీయ సన్మానం కార్యక్రమం లో ఇరువర్గాల మధ్య మాటలు బి ఆర్ యస్ పార్టీ బి ఫామ్ మీద గెలిచిన స్థానిక శాసనసభ్యులు సంజయ్ కుమార్ మున్సిపల్ లో కూడా బి ఆర్ యస్ బి ఫామ్ మీద 48వార్డు లకు 30స్థానాలు గెలిచామని, 6గురు బి ఆర్ యస్ రెబల్ అభ్యర్థులు గెలిచి మళ్ళీ బి ఆర్ యస్ లోకి వచ్చారు అని.. 1కాంగ్రెస్, 1బి జెపి అభ్యర్థులు కూడా బి ఆర్ యస్ లో చేరినారని అన్నారు. ప్రస్తుతం బి ఆర్ యస్ కౌన్సిలర్లు ముగ్గురుమాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో 1000కోట్లకు పైగా నిధులతో కేసీఆర్ నేత్రుత్వంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక కృషితో జగిత్యాల పట్టణ సుందరికరణ చేసుకున్నామని. జగిత్యాల మెడికల్ కాలేజ్, నర్సింగ్ కళాశాల, మాత శిశు కేంద్రం, మాంగో వ్యవసాయ మార్కెట్, ఇంటిగ్రాటెడ్ మార్కెట్.. టీ యూ ఎఫ్ ఐ డి సి 75కోట్ల ద్వారా సి సి, బి టి రోడ్లు, సెంట్రల్ లైటింగ్, కుల సంఘ భవనాలు, పార్క్, రైతు బజార్, టౌన్ హాల్, మినీ ట్యాంక్ బండ్... ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు. వచ్చినవి.. కేసీఆర్ జగిత్యాలను జిల్లాగా ఏర్పాటు చేయడం... జరిగింది... నిన్న జరిగిన ఆత్మీయ సమావేశంలో బి ఆర్ యస్ బి ఫామ్ మీద గెలిచిన కౌన్సిలర్లు ఒక్కరు కూడా బి ఆర్ యస్ పార్టీ కేసీఆర్ నెత్రుత్వంలో, కవిత సహకారంతో ఇంత అభవృద్ధి జరిగింది అని చెప్పకపోవడం సిగ్గు చేటు అని అన్నారు... ఈ కార్యక్రమంలో గట్టు సతీష్, అల్లాల ఆనంద్ రావు, వొళ్లెం మల్లేశం, తుమ్మ గంగాధర్, ఆయిల్నేని ఆనంద్ రావు,మజాహిర్ రిజ్వాన్, వొళ్ళాల గంగాధర్, చింతల గంగాధర్, సాగి సత్యం రావు, లక్ష్మణ్,నక్క గంగాధర్, వేణు మాధవ్, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, గాజుల శ్రీనివాస్, మోహన్, చాంద్, అల్లాల దామోదర్ రావు పాల్గొన్నారు.

# ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపికైన మెట్టుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి

*జగిత్యాల క్రైమ్ జనవరి 25 ప్రజాజ్యోతి:*



పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి మెట్ పల్లి సి. ఐ నిరంజన్ రెడ్డి ఎంపికయ్యారు. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన మెట్ పల్లి సి.ఐ ని జిల్లా ఎస్పీ అభినందించారు. సీఐ నిరంజన్ రెడ్డి పోలీసు ఉద్యోగంలో 1989 సంవత్సరంలోలా కానిస్టేబుల్ గా ఎంపిక. 1990 లో మొదట కానిస్టేబుల్ గా జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్, కానిస్టేబుల్ ఉద్యోగం చేయుచుండగా పలు తీవ్రవాద వ్యతిరేఖ పోరాటంలో పలు ఎదురు కాల్పులలో పాల్గొనడం జరిగింది. 1992 అక్టోబర్ లో హెడ్ కానిస్టేబుల్ గా అగ్జిలరీ ప్రమోషన్ ప్రభుత్వం ఇవ్వనైనది. 1993 హెడ్ కానిస్టేబుల్ గా సిరిసిల్లాలో పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. అక్కడ కూడా నక్సలైట్లకు వ్యతిరేకంగా పనిచేయడం జరిగింది. దానికి – 1994 సంవత్సరంలో ముఖ్యమంత్రి సేవ పథకం ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. 2000 లో ఏఎస్ఐ గా పదోన్నతి. 2012 సంవత్సరంలో లో సీనియారిటీ ప్రకారంగా ఎస్సైగా పదోన్నతి. 2013 సంవత్సరంలో గొల్లపల్లి SI గా భాద్యతలు. 2016 సంవత్సరంలో కథలాపూర్ ఎస్సైగా భాద్యతలు. 2023 లో సీఐ గా అగ్జిల్లరి ప్రమోషన్ ,విజిలెన్స్ లో పోస్టింగ్ లో ఉండగా సిఐగా మెట్ పల్లి కి రావడం జరిగింది. ఇప్పటివరకు 1– ముఖ్యమంత్రి సేవ పథకం. క్యాష్ – రివార్డులు – 54, జి ఎస్సీలు లు – 49, ప్రశంసా పతములు – 32 పథకాలు పొందారు. ఇండియన్ పోలీస్ మెడలకు ఎంపి కావడం పట్ల పోలీస్ సిబ్బంది మిత్రులు అభినందనలు తెలిపారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

**– జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్...**







*జగిత్యాల బ్యూరో జనవరి 25 ప్రజాజ్యోతి:*

పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఆర్డిఓ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో, యువకులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అందులో ఓటరు కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు కలిగి ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. భారత దేశ ఎన్నికలలో పాల్గొని తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవడానికి భారత ఎన్నికల సంఘం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25 జనవరి 1950 సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది కాబట్టి ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రవి కుమార్, ఎన్ఎస్ఎస్ఎన్ సి సి అధికారులు, ప్రభుత్వ అధికారులు, డాక్టర్ గోపాల చారి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.